RNI: TGTEL/25/A0237

MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 128 పేజీలు : 6 మంగళవారం 20 మే 2025

## ఇందిరమ్మ పాలనా ఎప్పటికి మరువలేనిది



మన సాక్షి గొంతుక డెస్క్ ఉగ్రదాడుల నేపథ్యంలో ప్రధాని అంటే ఇందిరాగాంధీలా ఉండాలనే చర్చ దేశవ్యాప్తంగా జరిగిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఇందిరాగాంధీ గతంలో పాకిస్థాన్‌తో యుద్ధం చేసి ఆ దేశాన్ని రెండు ముక్కలు చేసిన ఘనతను గుర్తు చేశారు. 50 ఏళ్లు గడిచినా ఇందిరాగాంధీ పేరును ప్రజలు తలుచుకుంటున్నారంటే ఆమె పాలన ఎంత గొప్పదో అర్థమవుతుందన్నారు. ప్రతి ఆదివాసీ గుండెల్లో ఇందిరమ్మ చిరస్థాయిగా నిలిచిపోయిందని అన్నారు. నల్లమల ప్రాంత సమగ్రాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందుకోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. పోడు భూములను వ్యవసాయానికి అనుకూలంగా మార్చే దిశగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.

## 5 లక్షలు కాదు 25 లక్షలు ఇవ్వాలి



మన సాక్షి గొంతుక డెస్క్ 5 లక్షలు కాదు రూ.25 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేయారు కేటీఆర్. పాతబస్తీలోని గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ.5 లక్షలు కాదు రూ.25 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలన్నారు కేటీఆర్.పాతబస్తీలో గుల్జార్ హౌస్ సమీపంలో జరిగిన అగ్ని ప్రమాద ప్రదేశాన్ని పరిశీలించి క్షతగాత్రులను ఓదార్చారు కేటీఆర్.కుటుంబంలో జరిగిన విషాద ఘటన ఇంకొకరికి జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఇంత పెద్ద అగ్ని ప్రమాదం జరిగినప్పుడు అంబులెన్స్‌లో ఆక్సిజన్ మాస్క్ లేకుండా, ఫైర్ ఇంజన్‌లో నీళ్ళు లేకుండా ఘటనా స్థలానికి రావడం వల్లనే మా కుటుంబ సభ్యులను కోల్పోయాం అని బాధితులు చెప్తున్నారన్నారు కేటీఆర్. హోంశాఖ మంత్రి రేవంత్ రెడ్డి ఘటనా స్థలానికి వచ్చి బాధితులను పరామర్శించాలని డిమాండ్ చేశారు కేటీఆర్.

## జైశంకర్‌పై రాహుల్ తీవ్ర వ్యాఖ్యలు

మన సాక్షి గొంతుక డెస్క్ కేంద్ర విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్.జైశంకర్ పై కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ రాహుల్ గాంధీ విమర్శల పర్వం కొనసాగుతోంది.ఆపరేషన్ సిందూర్ ప్రారంభించడానికి ముందే కేంద్రం ఆ సమాచారాన్ని పాక్‌కు తెలియజేయడం తప్పిదమే కాకుండా నేరమని అన్నారు. "విదేశాంగ మంత్రి నిశ్శబ్దం కేవలం సమాచారాన్ని వెల్లడించడం కాదు, అది విపత్కరం" అని రాహుల్ గాంధీ తాజా ట్వీట్‌లో పేర్కొన్నారు. గతంలో అడిగిన ప్రశ్ననే మళ్లీ అడుగుతున్నానని, పాకిస్థాన్‌కు ముందుగానే సమాచారం తెలిసినందు వల్ల మనం ఎన్ని విమానాలు కోల్పోయాం? ఇది తప్పిదం కాదు, నేరం. దేశానికి నిజం తెలియాలని ఆ ట్వీట్‌లో విదేశాంగ మంత్రిని రాహుల్ ప్రశ్నించారు.



## గర్భిణులకు 51 కోట్లతో ఎన్టీఆర్ కిట్స్



మన సాక్షి గొంతుక డెస్క్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గర్భిణీ స్త్రీలకు అదిరిపోయే శుభవార్త చెప్పింది చంద్రబాబు కూటమి ప్రభుత్వం. తెలంగాణ రాష్ట్రంలో అమలు జరిగిన కేసీఆర్ కిట్ తరహాలోనేఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా కిట్లు ఇచ్చేందుకు సిద్ధమైంది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోప్రసవించిన తల్లులకు అందించే ఎన్టీఆర్ బేబీకిట్ల పథకాన్ని పునః ప్రారంభిస్తున్నట్లు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అధికారికంగా ప్రకటన చేసింది.

## రైతులకు ఉచితంగా సోలార్ పంపుసెట్లు:

మన సాక్షి గొంతుక డెస్క్ 'ఇందిర సౌర గిరి జల వికాసం' పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. నాగర్కర్నూల్ జిల్లా మాచారంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అటవీ హక్కుల చట్టం కింద 6.69 లక్షల ఎకరాలకు పోడుపట్టాలు మంజూరు చేశారు.మేరకు ఇక 'ఇందిర సౌర గిరి జల వికాసం' పథకంపై లబ్దిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని సీఎం అన్నారు. సోలార్ పంపుసెట్లతోపాటు పొలంలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకుని అదనపు ఆదాయం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. పరిసర ప్రాంతాల గిరిజనులకు లబ్ధిదారులు పథకంపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అచ్చంపేట నియోజకవర్గాన్ని దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. నియోజకవర్గంలో రైతులందరికీ సోలార్ పంపుసెట్లను పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సోలార్ విద్యుత్ ద్వారా అదనపు ఆదాయం వచ్చేలా చర్యలు చేపట్టాలని, విద్యుత్ పంపుసెట్ల స్థానంలో సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. సీఎం వంద రోజుల్లో రైతులందరికీ సోలార్ పంపుసెట్ల ఏర్పాటు పూర్తి చేయాలన్నారు. ఇందుకోసం స్పెషల్ ఆఫీసర్ ను నియమించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు సూచించారు.



## ఆమరణ దీక్షకు దిగుతా..

మన సాక్షి గొంతుక డెస్క్ ఆమరణ దీక్షకు దిగుతా అంటూ షర్మిల సంచలన ప్రకటన చేశారు. విశాఖ ఉక్కు యాజమాన్యానిది నిరంకుశ ధోరణి. డిమాండ్ల సాధనపై రేపటి నుంచి కార్మికులు సమ్మె బాట పడుతుంటే కనీసం దిద్దుబాటు చర్యలకు దిక్కులేదని పేర్కొన్నారు.కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్న కనికరం కూడా లేదు. దిక్కున్న చోట చెప్పుకోండనే తీరున యాజమాన్యం వ్యవహరిస్తోందని ఫైర్ అయ్యారు.



RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి
గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పార్థివ దేహానికి నివాళు లర్పించి శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి





మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం పెదగూడెం కు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పిడిగం వేంకటేశ్వర్లు(31) గుండెపోటుతో మరణించడం జరిగింది నాగార్జునసాగర్ కమలా నెహ్రూ ఏరియా హాస్పిటలో వారి పార్థివ దేహాన్ని నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన నాగార్జునసాగర్ నియోజకవర్గం శాసనసభ్యులు కుందూరు జయవీర్రెడ్డి

# ఆదర్శ నేత సుందరయ్య



మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం నిడమనూరు మండల కేంద్రంలో పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతిని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య ఒక ధనిక రైతు కుటుంబంలో పుట్టి.13వ ఏట నుంచే ఆయన వెట్టి చాకిరి, అంటరానితనం వంటి సామాజిక దురాచారాలను వ్యతిరేకిస్తూ పోరాటాల నిర్వహించారనిబ్రిటిష్ వలస పాలనను అంతమొందించేందుకు ఏర్పడిన కాంగ్రెస్ (సోషలిస్టు గ్రూపు) లో పని చేస్తూనే పుచ్చలపల్లి సుందరయ్య కామ్రేడ్ అమీర్ హైదర్ ఖాన్ మార్గదర్శకత్వంలో కమ్యూనిస్టు పార్టీలో చేరి.ఆ సమయంలో కమ్యూనిస్టు పార్టీపై బ్రిటిష్ వారు నిషేధం విధించారు. అలాంటి పరిస్థితుల్లో కూడా ఆంధ్ర, తమిళనాడు, కేరళ, కర్ణాటకలలో పార్టీ నిర్మాణ బాధ్యతలు చేపట్టారాని. సుందరయ్య తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సందర్భంగా దేశంలో బ్రిటిష్ వలస పాలన వ్యతిరేకంగా పోరాటం జరుగుతుంటే, నిజాం స్టేట్ లో దేశ్ ముఖ్ ల పీడనకు, వెట్టి చాకిరికి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో ప్రజలు పోరాటాలకు సిద్ధం చేసిఉధృతమైన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని కామ్రేడ్ సుందరయ్య నడిపారని . తుపాకులు గురిపెట్టడం, కాల్చడం, డైనమెట్లు వాడటం, నాటు బాంబులను తయారు చేయడం వంటివి ఆయన మార్గదర్శకత్వంలో నేర్పించడం జరిగింది. 10 లక్షల ఎకరాల భూమిని దొరల కబంధహస్తాల నుంచి విడిపించి పేదలకు పంపిణీ చేయడం జరిగింది. వేలాది గ్రామాల్లో స్థానిక గ్రామ ప్రభుత్వాలు ఏర్పడ్డాయి అన్నారు.సుందరయ్య 1952 మద్రాస్ అసెంబ్లీ నుంచి రాజ్యసభకు ఎన్నికై. పార్లమెంట్ లో కమ్యూనిస్టు గ్రూపు నాయకుడిగా వివిధ ప్రజా సమస్యలూ అంశాల వారీగా గణాంకాలతో పదునైన ప్రసంగాలు చేశారు. నిశిత విమర్శలతో పాటు నిర్మాణాత్మక సూచనలు అందించి సభా కార్యక్రమాల నాణ్యతను ఇనుమడింపచేసేవరని. పార్లమెంట్ సమావేశాలకు ఆయన సైకిల్ మీద వెళ్లేవాడు. సుందరయ్య ఉత్తమ పార్లమెంటేరియన్ గా పేరు పొందారాని. కేవలం రాజకీయ నాయకుడు మాత్రమే కాదు, గొప్ప అధ్యయనశీలి. వీర తెలంగాణ సాయుధ పోరాటం: అనుభవాలు గుణపాఠాలు, విశాలాంధ్రలో ప్రజారాజ్యం, ఆంధ్రప్రదేశ్ లో సమగ్ర నీటి పథకం వంటి పుస్తకాలు రాసారని. మహారాష్ట్రకు చెందిన లీల ను నిరాడంబరంగా వివాహమాడి వ్యక్తిగత జీవితంలోను ఆదర్శంగా నిలిచారని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు కత్తిలింగారెడ్డి,కోమాండ్ల గురువయ్య, మల్లీ కంటి చంద్రశేఖర్, కుంచం శేఖర్, తోటపల్లి బాల నారాయణ, ముత్యాల కేశవులు, నటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు



# కొండగట్టుకు పాదయాత్రగా హనుమాన్ స్వాములు.

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలంలోని వి ఎస్ ఆర్ నగర్ హనుమాన్ దేవాలయం నుంచి హనుమాన్ స్వాములు సోమవారం రోజు ఉదయం కొండగట్టుకి పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు అని,హనుమాన్ స్వాములు చింతల శ్రీనివాస్ కోనేటి నరేష్ కళ్యాణం ధనంజయ్ కుమారు లు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు ప్రారంభమైన ఈ పాదయాత్ర 22 వరకు కొండగట్టు హనుమాన్ దేవాలయం వరకు చేరుకోవడం జరుగుతుందని.ఈనెల 22 హనుమాన్ జయంతి రోజున హనుమంతుడికి మొక్కులు చెల్లించుకుని, మాలవిరమణ చేసి స్వామివారి తీర్థ ప్రసాద స్వీకరించి రావడం జరుగుతుందన్నారు ఈ పాదయాత్రలో హనుమాన్ మాలవేసిన స్వాములు చింతల శ్రీనివాస్ కళ్యాణం ధనంజయకుమార్ కోనేటి నరేష్, ఆలేటి భాను, రెడ్డబోయిన నర్సింలు, గొడుగు సాయికుమార్, చేర్యాల రాకేష్ ,లు ఉన్నారు ఈ కార్యక్రమంలో హనుమాన్ దేవాలయం పూజారి రాంబ్రహ్మం, వి ఎస్ ఆర్ నగర్ మాజీ సర్పంచ్ కోనేటి స్వామి, ఉత్కం కనకయ్య , రెడ్డబోయిన యాదగిరి , తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు అంజన్నను దర్శించుకున్న మాజీ ఎంపీ, ఎమ్మెల్యే









మన సాక్షి గొంతుక /మల్యాల మల్యాల మండలం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు వినోద్ కుమార్, చొప్పదండి మాజీ శాసనసభ్యులు రవి శంకర్, జగిత్యాల జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత- సురేష్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ తుల ఉమా ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం అర్చకులు వారికి స్వామివారికి శ్రీ స్వామి వారి శేష వస్త్రంచే వేద పండితులు ప్రధాన అర్చకులు ఆశీర్వాదం ఇచ్చి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమం లో మల్యాల మండల అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ కొండపల్కల రామ్మోహన్ రావు,ముత్యంపేట, కొండగట్టు మాజీ సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి, అయిల్నేని సాగర్ రావు, కొండగట్టు మాజీ డైరెక్టర్ కొంక నర్సయ్య,మోహనరావు,మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# ఇందిరమ్మ ఇండ్లకు నిధులు విడుదల
# పేదల ఇంటి కల సాకారం



కేశంపేట/మే 19/మన సాక్షి గొంతుకతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కేశంపేట మండలం పొమాల్పల్లి గ్రామంలో వేగంగా అమలవుతోంది. ఇందులో భాగంగా పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన పథకంలో 20 మంది లబ్ధిదారులకు మొదటి విడతగా ఒక్కొక్కరికి రూ.1 లక్ష చొప్పున నిధులు వారి ఖాతాల్లోకి జమ చేశారు.ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా కొనసాగుతుండగా, పునాది దశ పూర్తయిన లబ్ధిదారులకు ఈ నిధులు అందడం గ్రామస్థుల్లో ఉత్సాహాన్ని నింపింది. గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఇంజనీరింగ్ శాఖ అధికారులు ప్రతి దశను పరిశీలిస్తూ ఫోటోలు తీసి ఆన్లైన్లో నమోదు చేస్తున్నారు. అర్హులైన వారి బ్యాంకు ఖాతా వివరాలను అధికారులకు పంపిన వెంటనే నిధులు విడుదల చేస్తున్నారు.ఈ సందర్భంగా తాజా మాజీ డిప్యూటీ సర్పంచ్ మరియు కేశంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనుమగల్ల రమేష్ మాట్లాడుతూ “పేద ప్రజలకు సొంతింటి కలను నిజం చేస్తూ ఈ పథకాన్ని అమలు చేస్తున్న ముఖ్యమంత్రి మరియు షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. అలాగే ఈ పథకాన్ని విజయవంతం చేయడంలో కీలకపాత్ర పోషిస్తున్న ఇందిరమ్మ కమిటీ సభ్యులకు, అధికారులకు గ్రామస్థుల తరఫున మనఃపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం” అని పేర్కొన్నారు.గ్రామస్థులు సమూహంగా పాల్గొన్న ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. ఈ పథకం ద్వారా పేదల జీవితాల్లో వెలుగు నింపే పని జరుగుతుందన్న విశ్వాసం వ్యక్తమవుతోంది.



# మహంకాళి అమ్మవారి ఆలయ అభివృద్ధికి కృషి





స్టేషన్ ఘన్పూర్, మే 19, (మనసాక్షి గొంతుక) : మహంకాళి అమ్మవారి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం మండలంలోని సముద్రాల గ్రామంలో నూతనంగా నిర్మించిన మహంకాళి అమ్మవారి, పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మహంకాళి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహంకాళి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ శాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఆలయాన్ని ధర్మకర్త కుందూరి నాగమణి సోమిరెడ్డికి, తన వంతుగా నిధులు సమకూర్చిన ఎంపీ కావ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజులలో మహంకాళి అమ్మవారి ఆలయ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. సముద్రాల గ్రామ పరిధిలోని నారాయణపల్లెలో 33/11కేవి సబ్ స్టేషన్ నిర్మాణం చేపడుచున్నామని గ్రామానికి ఎలాంటి విద్యుత్ సమస్యలు, అంతరాయం ఉండదని అన్నారు. అనంతరం మహా అన్నదాన వితరణ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో పురోహితులు కారంపూడి నర్సింహాచార్యులు, బొర్రా హరికిషన్ శర్మ, నేతలు ఇనుగాల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ లలితాదేవి, గుండె నర్సయ్య, కత్తుల యాకయ్య, వీరగోని నారాయణ, వీరగోని రాజు, భాస్కర్ కిరణ్, ఇనుగాల శ్యామ్ సుందర్ రెడ్డి, సముద్రాల యాదగిరి, గ్రామస్తులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
# మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 20 మే 2025

## కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో పేదోడి సొంత ఇంటి కల

## నెరవేరతున్న వేళ - కప్పాటి పాండురంగా రెడ్డి



మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం బాచుపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో నిర్వహించిన అవగాహన సమావేశంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలసి పాల్లొని కప్పాటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ.. గత 10 సంవత్సరాల నుండి మహేశ్వరం నియోజకవర్గ పేదలు సొంత ఇంటి కల కలగానే మిగిలిపోయింది. గత ప్రభుత్వ పాలకుల అసమర్థ పాలన వల్ల మహేశ్వరం నియోజకవర్గానికి తీరని అన్యాయం జరిగిందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం లళ కందుకూరు మండలం లో మచ్చుక కైనా ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా నిర్మించలేదు. ఇంతకంటే బిఆర్ఎస్ అసమర్థత ఏముంటుంది అని అన్నారు. మిగులు ఆదాయం వున్న తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించి అప్పుల రాష్ట్రంగా మార్చినా కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల వ్యవధిలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సహకారంతో మాజీ శాసన సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి కృషితో నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని అన్నారు. కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి సహకారంతో పేదోళ్ళ సొంత ఇంటి కల నెరవేరుతున్న వేళ ఇందిరమ్మ ఇండ్లలబ్ధిదారులతో ఇళ్ళ నిర్మాణపై అవగాహన కల్పించి పేదల ఇంటి కలను సాకారం చేసే దిశగా ముందడుగు వేశాం అన్నారు. ఈ సమావేశంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెవులపల్లి కృష్ణ, మలగల విజయ్, కొంతం యుగెందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ యాలల శ్రీనివాస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కె. వెంకటేష్, నవీన్ గౌడ్, కుమార్,రాజశేఖర్ ఇందిరమ్మ ఇల్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారుధన్యవాదములతో...తమ విశ్వసనీయ కప్పాటి పాండురంగారెడ్డి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్

## సుందరయ్య పోరాట స్ఫూర్తి నేడు తరానికి ఆదర్శనీయం



మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం భూమికోసం భుక్తి కోసం మాతృదేశ విముక్తి కోసం నాడు సాగిన వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించి భూస్వామ్య వ్యవస్థలను బద్దలు కొట్టి పేద ప్రజలకు భూములు పంచిపెట్టిన గొప్ప వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం జనగామ జిల్లా కమిటీ సభ్యులు మండల ఇంచార్జి సుంచు విజేందర్ అన్నారు. సోమవారం రోజున సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా సిపిఎం మండల కార్యాలయంలో సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభకు సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సుంచు విజేందర్ పాల్గొని మాట్లాడుతూ సుందరయ్య పార్లమెంటులో అసెంబ్లీలో ప్రజా సమస్యలపై దేశ అభివృద్ధికై నదీ జలాల వినియోగంపై ప్రజా సమస్యలపై ఆనాటి ప్రభుత్వాలపై గలమెత్తి అనేక అంశాలపై రాజకీయ ప్రత్యర్థులు సైతం ప్రశంసించే విధంగా ప్రజల మన్ననలు పొందిన గొప్ప పార్లమెంటేరియన్ సుందరయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు రావుల రవీందర్ రెడ్డి, మిన్నలాపురం ఎల్లయ్య ,అన్న బోయిన రాజు, తాడెం రాములు, ఇంజ ఎల్లయ్య, గంధ మల్ల మనోహర్, మురళి గుండా రవి ,భాగ్య ,శిరీష సుహాసిని, కవిత ,తదితరులు పాల్గొన్నారు.



## పులిమామిడిలో ఆలయ పునఃప్రతిష్ఠ మహోత్సవంలో

## పాల్గొన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలానికి చెందిన పులిమామిడి గ్రామంలో నూతనంగా నిర్మితమైన శ్రీ శ్రీ బొడ్రాయి రేణుక ఎల్లమ్మ దేవి, శివ పరివారం, రామ పరివారం, ఆంజనేయస్వామి, నవగ్రహాలు, జీవ, ధ్వజస్తంభం, దీప స్తంభాల పునఃప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ మహోత్సవంలో బిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిబి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, గ్రామ ప్రజలకు అభినందనలు తెలియజేశారు దేవతల ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు మరియు గ్రామస్తులు భారీగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని వేడుకను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.



## ఆడపడుచు వివాహానికి పుస్తె మెట్టెలు అందజేసిన ప్రేమ్ కుమార్ గౌడ్

### బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కానం ప్రేమ్ కుమార్ గౌడ్

మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా కేశంపేట్ మండలం కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వడ్ల లలిత ఆచారి మనవరాలి పెళ్లికి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కానం కుమార్ గౌడ్ పుస్తే మెట్టెలు అందజేయడం జరిగింది.. గ్రామంలో ఆడపడుచులకి ఎలాంటి కష్టం వచ్చినా నన్ను సంప్రదించవలసిందిగా.. ప్రేమ్ కుమార్ గౌడ్ తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో రవీందర్ గౌడ్, భారతమ్మ, ఉదయ్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, శ్రీశైలం యాదవ్, రఘు తదితరులు పాల్గొన్నారు



## నేడు శంషాబాద్‌లో తిరంగా యాత్రకు రంగం సిద్ధం

హైదరాబాద్, మే 19 (మన సాక్షి గొంతుక):పాకిస్తాన్ మద్దతుతో కార్యకలాపాలు నిర్వహించే ఉగ్రవాద సంస్థలపై భారత త్రివిధ దళాలు నిర్వహించిన మెరుపుదాడి దేశ భద్రతకు తిరుగులేని సందేశం వేశారు. శత్రువు గుండెల్లోకి దూసుకెళ్లిన భారత సైనికులు ఉగ్ర స్థావరాలను శతంగా నాశనం చేశారు. ఈ విజయం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న సంకల్పానికి పునాది అయ్యింది. దేశ రక్షణలో భారత సైనికుల పటిమపై దేశ ప్రజలు గర్వం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, రంగారెడ్డి జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో మే 20 సోమవారం సాయంత్రం 4:30 గంటలకు శంషాబాద్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి ప్రత్యేకంగా "తిరంగా యాత్ర" నిర్వహించనున్నట్లు బీజేపీ నాయకులు ప్రకటించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ అన్నారుబీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ప్రేమ్ రాజ్ మాట్లాడుతూ,"భారత సైనికుల సాహసాన్ని స్మరించుకొని, దేశ భద్రతకు తమ జీవితాలను అంకితం చేసిన వీరులకు గౌరవం తెలియజేయడం మన బాధ్యత. ఈ తిరంగా యాత్ర ద్వారా దేశభక్తి భావాన్ని మరింత బలపర్చాలి."జిల్లా ఉపాధ్యక్షుడు నందకిషోర్ గుప్తా పేర్కొన్నారు,"ఈ యాత్ర ప్రతి ఒక్కరిని దేశ సేవకు ప్రేరేపించే గొప్ప కార్యక్రమం. దేశం కోసం త్యాగం ఇచ్చిన వీరులను వదిలేయకూడదు."రాజేంద్రనగర్ నియోజకవర్గ నాయకుడు తోకల శ్రీనివాస్ రెడ్డి అభిప్రాయం,"ప్రజల్లో సామూహిక దేశభక్తిని పెంచే ఈ యాత్రకు యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలి. జవాన్ల త్యాగాలను గుర్తిస్తూ మనం ఒక్కటై నిలవాలి."ఈ యాత్రలో ప్రతి వయస్సు ప్రజలు, యువత, మహిళలు దేశభక్తితో కూడి భారత సైనికుల పట్ల తమ సంఘీభావాన్ని వ్యక్తం చేయాలని పార్టీ నేతలు పిలుపునిచ్చారు."దేశం కోసం పోరాడే జవాన్లకు మనం ఒక్క శబ్దంగా, ఒక గొంతుగా నిలబడాలి. ప్రతి పౌరుడి బాధ్యతగా ఈ యాత్రను విజయవంతం చేద్దాం" %-% అని బీజేపీ నాయకులు సమాఖ్యగా కోరుతున్నారు.

## అడవిబిడ్డలకు పోడు హక్కులు కల్పించాం: కేఎల్ఆర్

### ఇందిరా సౌరగిరి - జలవికాసంతో ఎస్టీలకు ఆదాయం

### వందశాతం సబ్సిడీతో సాగు యోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సాహం

మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)తెలంగాణ రాష్ట్రంలో పోడు భూములు అంటే కొండలు, గుట్టలే అనుకుంటాం... కానీ సాగు భూములుగా మార్చి సౌర కాంతులు వెదజల్లేలా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. 2.30 లక్షల మంది ఎస్టీ రైతులకు 6 లక్షల ఎకరాలకు పోడుపట్టాలు పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. రూ. 12.600 కోట్లతో సౌర విద్యుత్తు, సాగునీరు 5ఏళ్లలో అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. సౌర యూనిట్స్, బోర్ వెల్ యూజర్స్ గ్రూపుతో డ్రిప్ ఇరిగేషన్, ఉద్యానవన పంటలు, భూగర్భ సర్వే, బోరుబావుల తవ్వకం, విత్తనాలు, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా భూ అభివృద్ధి పనులతో గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపాలని గిరిజన సంక్షేమ శాఖ చూస్తోందని లక్ష్మారెడ్డి అన్నారు. ఈనెల 25 వరకు మండలాల వారీగా అర్హులైన ఎస్టీలను గుర్తించి జూన్ 25 నుంచి వచ్చే ఏడాది మార్చి 31 వరకు భూముల అభివృద్ధి, బోర్లు, సోలార్ పంపు సెట్స్ ఏర్పాటు చేసేందుకు తెలంగాణ సర్కార్ ప్రణాళికలు సిద్ధం చేసిందని కిచ్చెన్న తెలిపారు. ఈరోజు నాగర్ కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండలం మాచారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిర సౌర గరి జల వికాస పథకం ప్రారంభించడం మరోసారి ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యమైందన్నారు కేఎల్ఆర్. ఇదీ కాంగ్రెస్ ప్రజాపాలనలోనే సాధ్యం



## జానమ్మ మృతికి సంతాపం తెలిపిన తౌర్ర విష్ణు



మే 19 మన సాక్షి గొంతుకఆత్మకూరు(ఎం)మండల పరిధిలోని కోరటికల్ గ్రామంలో పెండెం నాగార్జున తల్లి పెండెం జానమ్మ మృతి చెందారు,మరణవార్తను తెలుసుకున్న ప్రముఖ పారిశ్రామిక వేత్త,ఆత్మకూరు పద్మశాలి సంఘం అధ్యక్షులు తౌర్ర విష్ణు మరణించిన పెండెం జానమ్మ మృతికి సంతాపం తెలిపారు,మాతృమూర్తి మరణం తో పుట్టెడు శోకంలో ఉన్న పెండెం నాగార్జున కి మనో ధైర్యం కల్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు,ఆత్మకి శాంతి చేకూరాలని భగవంతుణ్ణి కోరుకున్నారు,

## మహేశ్వరం బిజెపి ఆధ్వర్యంలో..."తిరంగా యాత్ర"

### భారత సైనికుల త్యాగాలకు కృతజ్ఞతగా, తిరంగా యాత్ర రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కుండే కుమార్ ఆధ్వర్యంలో... శంషాబాద్ లో తిరంగా యాత్ర

మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా ఓ బి సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కుండే కుమార్ మాట్లాడుతూ..... మహేశ్వరం నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున పార్టీలకు అతీతంగా రేపు శంషాబాద్ లో జరుగుతున్న తిరంగా యాత్రకు పెద్ద సంఖ్యలో... వచ్చి మన దేశ చరిత్ర చాటి చెప్పే విధంగా ఉండాలని పిలుపునిచ్చారు పాకిస్తాన్ మద్దతుతో కార్యకలాపాలు నిర్వహించే ఉగ్రవాద సంస్థలపై భారత త్రివిధ దళాలు నిర్వహించిన మెరుపుదాడి దేశ భద్రతకు తిరుగులేని సందేశం వేశారు. శత్రువు గుండెల్లోకి దూసుకెళ్లిన భారత సైనికులు ఉగ్ర స్థావరాలను శతంగా నాశనం చేశారు. ఈ విజయం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న సంకల్పానికి పునాది అయ్యింది. దేశ రక్షణలో భారత సైనికుల పటిమపై దేశ ప్రజలు గర్వం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, రంగారెడ్డి జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో మే 20 సోమవారం సాయంత్రం 4:30 గంటలకు శంషాబాద్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి ప్రత్యేకంగా "తిరంగా యాత్ర" నిర్వహించనున్నట్లు బీజేపీ నాయకులు ప్రకటించారు. బీజేపీ జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కుండే కుమార్ అన్నారు"భారత సైనికుల త్యాగాలను గుర్తిస్తూ, దేశ ఐక్యతకు చాటుగా ఈ తిరంగా యాత్ర జరగనుంది. దేశ భద్రత కోసం ప్రాణాల బలి ఇచ్చిన సైనికుల పట్ల మనకున్న కృతజ్ఞతను ప్రజలంతా వ్యక్తం చేయాలి. యువతలో దేశభక్తిని పెంపొందించే సందర్భం ఇదే. అందరూ ముందుకి వచ్చి ఈ యాత్రలో భాగస్వామ్యమవ్వాలి."బీజేపీ జిల్లానాయకుడు కుండే కుమార్ మాట్లాడుతూ,"భారత సైనికుల సాహసాన్ని స్మరించుకొని, దేశ భద్రతకు తమ జీవితాలను అంకితం చేసిన వీరులకు గౌరవం తెలియజేయడం మన బాధ్యత. ఈ తిరంగా యాత్ర ద్వారా దేశభక్తి భావాన్ని మరింత బలపర్చాలి."రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కుండే కుమార్"ఈ యాత్ర ప్రతి ఒక్కరిని దేశ సేవకు ప్రేరేపించే గొప్ప కార్యక్రమం. దేశం కోసం త్యాగం ఇచ్చిన వీరులను వదిలేయకూడదు."రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కుండే కుమార్ అభిప్రాయం,"ప్రజల్లో సామూహిక దేశభక్తిని పెంచే ఈ యాత్రకు యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలి. జవాన్ల త్యాగాలను గుర్తిస్తూ మనం ఒక్కటై నిలవాలి."ఈ యాత్రలో ప్రతి వయస్సు ప్రజలు, యువత, మహిళలు దేశభక్తితో కూడి భారత సైనికుల పట్ల తమ సంఘీభావాన్ని వ్యక్తం చేయాలని పార్టీ నేతలు పిలుపునిచ్చారు."దేశం కోసం పోరాడే జవాన్లకు మనం ఒక్క శబ్దంగా, ఒక గొంతుగా నిలబడాలి. ప్రతి పౌరుడి బాధ్యతగా ఈ యాత్రను విజయవంతం చేద్దాం" %-% అని బీజేపీ నాయకులు సమాఖ్యగా కోరుతున్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



బొడ్రాయికి తొలి బోనం సమర్పణ దళిత బిడ్డ జాంగారిరవి చేతుల మీదుగా

# బొడ్రాయికి మ్యాతరి బోనం సమర్పణ

## వెలిజర్ల గ్రామంలో బొడ్రాయి పండుగ అంగరంగ వైభవంగా ప్రారంభం

షాద్‌నగర్, మే 19 (మన సాక్షి గొంతుక):





ఫరూక్‌నగర్ మండలం వెలిజర్ల గ్రామంలో సోమవారం ప్రారంభమైన బొడ్రాయి పండుగ కార్యక్రమాల్లో మొదటి మ్యాతరి బోనం దళిత యువ నాయకుడు జాంగారి రవి చేతుల మీదుగా ఘనంగా సమర్పించబడింది. గ్రామానికి చెందిన జంగారి రామయ్య కుమారుడైన రవి, శీతలాదేవి ఆలయానికి తన ముక్కును చెల్లించుకుంటూ ఈ పుణ్య కార్యక్రమాన్ని నిర్వహించారు.ఓ దళిత బిడ్డగా బొడ్రాయికి తొలి బోనాన్ని సమర్పించడం గర్వకారణమని రవి భావోద్వేగంగా తెలిపారు. ఒళ్లంతా పసుపు పూసుకొని, మెడలో దండలు ధరించి, నెత్తిపై వేప మండలతో పాటు నిమ్మకాయల హారాన్ని అలంకరించి ఊరేగింపుగా బోనాన్ని సమర్పించారు. గ్రామంలో ఈ ఘట్టం సాంప్రదాయిక శబ్దాల మధ్య భక్తిశ్రద్ధలతో సాగింది.బొడ్రాయి పండుగ అనేది గ్రామ పుట్టుకను సూచించే పవిత్ర కార్యక్రమం. శీతలాదేవిని గ్రామ రక్షక దేవతగా పరిగణించి బొడ్రాయిలో అమ్మవారి యంత్రాన్ని ప్రతిష్టించటం, పూజలు నిర్వహించటం స్థానిక ఆచారం.ఈ పండుగను పురస్కరించుకొని గ్రామ శివాలయంలో పునర్నిర్మాణ కార్యక్రమాలు, ధ్వజస్తంభ ప్రతిష్ఠ లాంటి ఆధ్యాత్మిక ఘట్టాలు చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో దేవాలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ దొడ్డి శ్రీనివాస్, గ్రామ పెద్దలు కటికల తిరుపతి యాదవ్, ప్రధాన కార్యదర్శి కావలి నరసింహులు, ఇతరులు మట్ట వెంకటేష్ గౌడ్, దూడల శివకుమార్ యాదవ్, ఇరముని రాజు, తుప్పరి కుమార్, మంగలి నరేష్, జంగారి జంగయ్య, కందూరి ముఖేందర్ గౌడ్, చాకలి కృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జంగారెడ్డి నరసింహులు, తుప్పరి శేఖర్, కావలి యాదయ్య, జంగారి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అంజన్న జయంతోత్సవాలకు ముస్తాబైన కొండగట్టు

## ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలతో అలంకరించి, స్వాగత తోరణాలు ఏర్పాటు పెద్ద జయంతికి ముస్తాబైంది.

మన సాక్షి గొంతుక /మల్యాల




మల్యాల మండలం ముత్యంపేట – కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని భక్తుల రాకతో ఆలయం లో సందడి నెలకొంది.ఈ నెల 20 వ తేది నుండి 23 వరకు పెద్ద హనుమాన్ జయంతి జరగనున్న నేపథ్యంలో అధికారులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం తలెత్త కుండా ప్రణాళిక ప్రకారం చలువ పందిళ్లు,త్రాగునీరు, క్యూలైన్లో, కోనేరు,సులబ్ కాంప్లెక్స్ లు, మాల విరమణకు ప్రత్యేక మండపము, కల్యాణ కట్ట అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపార.జయంతి సమీపిస్తున్న తరుణంలో దీక్షాపరులు కొండ చేరుకొని స్వామి వారిని దర్శనం చేసుకొని మాల విరమణ చేస్తున్నారు. దీంతో దీక్ష పరులు, భక్తులతో కొండ కిటకిట లాడుతోంది. సాధారణ రోజులలో స్వామివారికి ప్రీతికరమైన రోజులు మంగళ,శని వారాల్లో భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది.ప్రతి యేటా జయంతి కి ముందు అధిక సంఖ్యలో భక్తులు, దీక్ష పరులు దర్శించుకుని స్వామివారికి అభిషేకాలు,మొక్కులు చెల్లించుకుంటారు.



# కోళ్ల పడకల్ గ్రామంలో ఇల్లు పట్టాల పంపిణీ.. నందిగామ నరసింహ

## కోళ్ల పడకల్లో 17 మందికి ఇందిరమ్మ ఇల్లు పపంపిణ

## తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నందిగామ నరసింహ.

మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం కోళ్ల పడకల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక ఇందిరమ్మ ఇల్లు పథకం కింద కోళ్ల పడకల్ గ్రామానికి కేటాయించిన 17 ఇళ్లకి సంబంధించి పట్టా సర్టిఫికెట్లు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నందిగామ నరసింహ ఆధ్వర్యంలోపంపిణీ చేయబడ్డాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ శాఖ ప్రత్యేక అధికారి హాజరై లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు.అనంతరం నందిగామ నరసింహ మాట్లాడుతూ:-ప్రజా పాలనలో సామాన్యులకు న్యాయం సాధ్యమవుతుందని ఈ రోజు మరోసారి రుజువైంది.గత ప్రభుత్వంలో ఏ పేదవాడికైనా తగిన న్యాయం జరగలేదు.ఉన్నవారు మాత్రమే ఇంకొక మెట్టు ఎక్కారు.కులాలు,మతాలు,పార్టీలకు అతీతంగాకేవలం ప్రజా సంక్షేమమే కీలకమని మా గ్రామ కాంగ్రెస్ పార్టీ కూడా మనస్ఫూర్తిగా విశ్వసిస్తుంది.గ్రామ ప్రజల సమక్షంలో నిజమైన న్యాయం జరుగుతుందని,ముందుగానే మీరు చూశారుబీమిగిలిన లబ్ధిదారులు సైతం త్వరలోనే తమ హక్కు పొందుతారని హామీ ఇస్తున్నాం.కార్యక్రమంలో ఇంద్రమ్మ కమిటీ సభ్యులు,నాగుల సత్యం,మాజీ సర్పంచ్ నందిగామ యాదయ్య మాజీ సర్పంచ్ నందిగామ యాదయ్య,నాగుల పాండు,సిహెచ్ ప్రవీణ్,నందిగామ కృష్ణ,సంఘం భాస్కర్ గౌడ్, కొమ్ము నరసింహ, అనంత రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులు మరియు గ్రామ ప్రజలు.ప్రభుత్వం సంక్షేమ పథకాలను అర్హుల వరకు నిరంతరం చేర్చేందుకు కృషి చేస్తున్నదని,త్వరలోనే మిగతా లబ్ధిదారులకూ పట్టాలు అందజేస్తామని అధికారులు తెలిపారు.




# ఆర్మీ జవాన్లకు సంఘీభావం

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట పాకిస్తాన్ మీద త్రివిధ దళాలు చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ను విజయవంతం చేసినందుకు ఆర్మీ జవాన్లకు సంఘీభావంగా జిల్లా కేంద్రం జనగామ పట్టణంలోని తిరంగా యాత్ర నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ , ఆధ్వర్యంలో దిగ్విజయంగ నిర్వహించారు ఈ కార్యక్రమానికి బచ్చన్నపేట బిజెపి మండల అధ్యక్షుడు బంగారు మహేష్, జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి మండల ప్రధాన కార్యదర్శి జలంధర్ మండల ఉపాధ్యక్షులు చక్రపాణి ప్రవీణ్ రమేష్,మరియు సీనియర్ నాయకులు పెండెం నాగేష్ జూకంటి గణేష్ బిజెపి శ్రేణులు భారీగా తరలి వెళ్లారు.



# కేసిరెడ్డిపల్లిలో ఘనంగా హనుమాన్ శోభాయాత్ర.

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.

బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా హనుమాన్ శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. శోభాయాత్రలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జైశ్రీరాం.. జైజై శ్రీరాం.. రామలక్ష్మణ జానకీ.. జై బోలో హనుమాన్‌కీ అంటూ భక్తుల నినాదాలతో రామ, హనుమంతుల నామస్మరణ మార్మోగింది. గ్రామంలో తమ ఇళ్ల ముందు భక్తులు మంగళ హారతులతో, కొబ్బరికాయలతో స్వామి వారికి స్వాగతం పలికారు. అనంతరం మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో అన్నదానం చేశారు. స్వామి మాలదరణ ధరించిన స్వాముల ఆట పాటలు పలువురిని ఆకట్టుకున్నాయి. శోభాయాత్రలో గురు స్వామి యసరేణి శ్రీనివాస్, స్వాములు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




# దళిత రత్న అవార్డు అందుకున్న నిర్మాల భాస్కర్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ ఇచ్చే దళిత రత్న అవార్డును ఈ సంవత్సరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతి ఉత్సవాల సందర్భంగా జనగామ జిల్లా,జనగామ మండలం పెంబర్తి గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నిర్మాల భాస్కర్ మాదిగ కు సోమవారము హైదరాబాదులోని క్లాసిక్ గార్డెన్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,బాబు జగ్జీవన్ రావ్ ల జయంతి ఉత్సవాల కమిటీ రాష్ట్ర చైర్మన్ ఇటుక రాజు మాదిగ,కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరిపోతుల పరుశురామ్,మాదిగ మహిళా సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షురాలు పాలడుగు మేరీ మాదిగ చేతుల మీదుగా దళిత రత్న అవార్డు అందచేశారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవముల సందర్భంగా ప్రతి సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా దళిత సమస్యలపై అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకువెళ్లే విధంగా పనిచేస్తున్న అత్యుత్తమ వ్యక్తులను గుర్తించి ఈ అవార్డు అందజేస్తారు.ఈ సందర్భంగా దళిత రత్న అవార్డు గ్రహీత నిర్మాల భాస్కర్ మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానంలో పని చేస్తూ దళిత సమస్యలపై గత మూడు దశాబ్దాలకు పైగా మాదిగ హక్కుల కోసం దళిత బహుజన ఆత్మగౌరవం పోరాడుతున్న నన్ను గుర్తించి నాకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక దళిత రత్న అవార్డు అందజేసిందన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,బాబు జగ్జీవన్ రావ్ ఉత్సవ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.



# మరకత శివాలయంలో ఆదిలాబాద్‌జిల్లా జాగృతి అధ్యక్షుడు ప్రత్యేక పూజలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి

శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో వెలసిన 11వ శతాబ్దానికి చెందిన మహిమగల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో సోమవారం ఆదిలాబాద్ జిల్లా జాగృతి అధ్యక్షుడు శ్రీనివాస్ కుటుంబ సభ్యులు స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసి, స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు సాయి శివ కుటుంబ సభ్యులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి జాగృతి అధ్యక్షుడికి స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, క్యాషియర్ గోపాల్ పాల్గొన్నారు.

# ఇండ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం



తిరుమలగిరి సాగర్ మండలం లో చిల్కాపురం గ్రామం లో నాగార్జున సాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి మరియు ఏమ్మెల్సీ శంకర్ నాయక్ 130 మంది పేద కుటుంబాలకు ఇండ్ల స్థలాల పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుందుర్ జైవీర్ రెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని గత ప్రభుత్వం పేదలకి చేసింది ఏమి లేదు అని దాదాపు నాలుగు ఎకరాల స్థలంలో పేదలకి ఇండ్ల స్థలాలు పంపిణీ చేసి పేద వర్గాల అభివృద్దే మా లక్ష్యం అని నిరూపించాము అని అన్నారు.ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ ఆనాడు ప్రతి ఊరికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని ఈ రోజు ప్రతి బీద కుటుంబనికి సన్నం బియ్యం పంపిణీ చేసి వారి జీవితాలలో వెలుగులు చూస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో అనిల్ కుమార్,మండల ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శి వినోద్ రెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ కాసాని చంద్రశేఖర్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణ నాయక్,ఏ.కే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్, మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్, సీనియర్ నాయకులు సాగర్ రెడ్డి, వల్లందాస్ వెంకటేశ్వర్లు గౌడ్, కమ్మంపాటి శ్రీను, ప్రభాకర్ రెడ్డి -చంద్రకళ, శాగం రాఘవ రెడ్డి , ముని నాయక్, భాను రెడ్డి, లాలు నాయక్,మన్నెం శ్రీను,తూటిపల్లి లక్ష్మి నారాయణ, ఖమ్మంపాటి యల్లయ్య, పుల్లయ్య, బుచ్చిబాబు,లింగయ్య,చిన్న పాపయ్య, కొత్త నాగేశ్వర్ రావు,వల్లందాస్ సైదులు గౌడ్,చిట్టి, ద్రోనా చారి,లచ్చయ్య,మన్నెం కోటి,ఎస్ కే ఖలీల్, కొర్రపిడత మల్లయ్య గ్రామ యువత, మహిళ సంఘ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# ఇందిరమ్మ ఇండ్లకు మౌళిక

## వసతులు కల్పించాలని వినతిపత్రం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

జనగామ పట్టణంలో పేదలు నిర్మించుకున్న మూడవ విడత ఇందిరమ్మ ఇండ్లకు ఇంటి నెంబర్లుకేటాయించాలని జనగామ సీపీఎం పట్టణ కమిటీఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ కువినతిపత్రం అందజేశారు.కనీస మౌలిక వసతులుకల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీజిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జోగు ప్రకాశ్,బూడిద గోపి,చందు,కల్యాణం లింగం,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:



ప్రజావాణిలో వివిధ సమస్యలతో వచ్చే ప్రజల అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు(స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్,(రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఫిర్యాదులను స్వీకరించి పరిశీలించారు.ఈ సందర్భంగా 74 అర్జీలను కలెక్టర్ స్వీకరించారు.వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు కేటాయిస్తూ,ప్రజా సమస్యలపై తగిన చర్యలు తీసుకొని,త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు.కామ్పైటల్ కి హైదరాబాదుకి వెళ్లారని,ఆ సమయంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేయడం జరిగిందని,ఇంట్లో లేని కారణంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం కుదరన్నారని,తనకు 1-30ని,కావున ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఇప్పించుట కొరకు దరఖాస్తు చేసియున్నారు.ఖిలాషాపూర్ గ్రామం రఘామి ఉందని పించను ఇవ్వలేదని, పింఛను మంజూరు చేయుట కోరుతూ వినతిపత్రం సమర్పించనైనది.మరిగడి పరిధిలోని టాక్యతండా గ్రామం, జనగామ మండలానికి చెందిన రామావత్ శంకర్ తమ ఊరిలో మిషన్ భగీరథ (రక్షిత మంచినీటి సరఫరా) ద్వారా నీరు రావడం లేదని,ఎవరూ కూడా పట్టించుకోవడం లేదని,తమ తండాకు నీరు అందించుట గురించి దరఖాస్తును సమర్పించినారు.అదే విధంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసీల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి,అప్పటికప్పుడు దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మండలాల స్థాయిలో ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలని,పెండింగ్ లో లేకుండా దరఖాస్తులను ఎప్పటికప్పుడు పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ ప్రజావాణిలో జనగామ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని,ఘనపూర్ (స్టేషన్) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హనుమాన్ నాయక్,డిప్యూటీ జెడ్పీ సిఈఓ సరిత,డిఆర్డిఓ వసంత, డిఎఓ రామారావు నాయక్,డీసీఎస్ఓ సరస్వతి, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్,వివిధ శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పెండింగ్ దరఖాస్తుల సర్వే,మార్కింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:



ఇందిరమ్మ ఇళ్ల పెండింగ్ దరఖాస్తుల సర్వే,మార్కింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్,(రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 90 శాతం ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియ పూర్తయిందని,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకానికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలని,మిగిలిన పెండింగ్ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని,అలాగే పరిశీలన చేసిన దరఖాస్తుదారుల వివరాలను ఆన్లైన్ లో త్వరగా నమోదు చేయాలని,పైలట్ మండలాల కింద 12 గ్రామాల్లో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల పెండింగ్ మార్కింగ్ ప్రక్రియలో వేగం పెంచాలని,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో బేస్మెంట్ పూర్తైన వాటికి నగదు చెల్లింపుల్లో కూడా రాష్ట్ర స్థాయిలో జిల్లా ఉన్నత స్థానంలో ఉందన్నారు.అలాగే రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ కులాల కింద ఉప కులాల వారీగా అర్హులను ఎంపిక చేసేందుకు గాను క్షుణ్ణంగా దరఖాస్తులను పరిశీలించాలని సూచించారు.అదే విధంగా జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరుగుతోందని,ఇంకా 20 శాతం ధాన్యం కొనుగోలు మిగిలి ఉందని,అందుకు సంబంధించి కొనుగోళ్లు మొత్తం పూర్త్యయే వరకు అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు.సన్న బియ్యం పంపిణీ కేంద్రాలను (రేషన్ దుకాణాలు,చౌక ధరల దుకాణాలను) తహసీల్దార్లు, మండల ప్రత్యేక అధికారులు సందర్శించి,పర్యవేక్షించాలన్నారు.తాగునీటి సరఫరాలో వేసవి కార్యాచరణ ప్రణాళికను సక్రమంగా అమలు చేయాలని,అందుకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని,ఎక్కడా కూడా మంచి నీటికి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు.ఎరువుల దుకాణాలను తహసీల్దార్లు, ఏఈఓలు,ఎంఏఓలు,మండల ప్రత్యేక అధికారులు సందర్శించి,ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని,జిల్లాకు సరిపడా విత్తనాలు వచ్చాయని,విత్తనాల కొరత రాకుండా,నాణ్యమైన విత్తనాల క్రయవిక్రయాలు జరిగేలా చూడాలని,ప్రతి దుకాణంలో ధరల పట్టిక బోర్డును తప్పనిసరిగా ప్రదర్శించేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో జనగామ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని,ఘనపూర్ (స్టేషన్) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హనుమాన్ నాయక్,డిప్యూటీ జెడ్పీ సిఈఓ సరిత,డిఆర్డిఓ వసంత,డిఎఓ రామారావు నాయక్,డీసీఎస్ఓ సరస్వతి, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్,వివిధ శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో కాంగ్రెస్ కార్యకర్తలకే ప్రాధాన్యత...??

## లబ్ధిదారుల జాబితాపై ఎమ్మెల్యే పల్లా నేతృత్వంలో కలెక్టర్‌ను కలిసిన నాయకులు,కార్యకర్తలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:




జనగామ నియోజకవర్గానికి ప్రభుత్వం నుంచి 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసింది.అయితే ఇందులో ఎక్కువ భాగం ఇండ్లు కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలకే కేటాయించారు.మొదటి లబ్ధి దారుల జాబితాలో స్థానిక ఎమ్మెల్యే కొటా కింద ఇచ్చే 40 శాతం ఇండ్లు ప్రభుత్వం ఇస్తానని చెప్పింది.కానీ మొదటి లిస్ట్ లో ఇండ్లు కేటాయిం చలేదు.దీంతో జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి సూచనల మేరకు సోమవారం జనగామ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ బాల్దే విజయ సిద్ధి లింగం,మండల నాయకులు బైరగోని యాదగిరి గ్రామ స్థాయి నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి జిల్లా కలెక్టర్ కు ఈ విషయాన్ని వివరించారు.మొత్తం లబ్ధిదారుల లిస్ట్ లో కాంగ్రెస్ పార్టీకి చెందిన వారికే ఎక్కువగా ఇండ్లు కేటాయించినట్టు పేర్కొన్నారు.అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించి,వెంటనే కొత్త లబ్ధిదారుల లిస్ట్ తయారు చేసి,ఎమ్మెల్యే కొటా కింద మంజూరైన ఇండ్లు చేర్చే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.

# వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్



మన సాక్షి గొంతుక మే 19 హైదరాబాద్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విశ్వకర్మ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం నిర్వహించిన ఆలయ తృతీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తాత్కాలికమైన దేహం కోసం శాశ్వతమైన ఆత్మ కోసం జీవించాలని ప్రపంచానికి చాటిన వీరబ్రహ్మేంద్రస్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఖబర్దార్ నాయకులారా మంత్రి కొండా సురేఖ గారిని ట్రోల్ చేసి మాట్లాడితే బట్టలూడదీసి కొడతాం. బి రేణుకుంట్ల శివకుమార్

మనసాక్షి గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి/సంగి. నాగేందర్.



గత కొన్ని రోజులుగా తెలంగాణ మంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖ గారు మాట్లాడిన కొన్ని వీడియోలను ఎడిట్ చేసి ట్రోల్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ విషయం పై కాంగ్రెస్ పార్టీ వరంగల్ తూర్పు %బా.జ% సెల్ అధ్యక్షుడు రేణుకుంట్ల శివకుమార్ మాట్లాడుతూ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నటువంటి మా మంత్రి కొండా సురేఖ గారు గాత 10 సంవత్సరాలు %ఎతీం% ప్రభుత్వం లో మంత్రులు చేసిన అవినీతి నీ ప్రజలకు వివరిస్తున్న క్రమంలో మంత్రి గారు మాట్లాడినటువంటి వీడియోలను ఎడిట్ చేసి ట్రోల్ చేస్తున్న సిగ్గుమాలిన పేయిడ్ %దీ=హా% సోషల్ మీడియ ను హెచ్చరిస్తున్నాం . మంత్రి గారిపై ఇలాంటి దుష్ప్రచారాలు చేస్తే వూరుకునేది లేదు . కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మరియు కొండా అభిమానుల ఆగ్రహానికి గురికాక తప్పదు . ఇలాంటి చర్యలు ఎవరు చేసినా నడిరోడ్డు పై బట్టలు ఊడదీసి కొడతామని హెచ్చరిస్తున్నాం. అని అన్నారు.




# రాష్ట్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం..

## తెలంగాణరాష్ట్ర వ్యాప్తంగా 77మంది డిఎస్పీబదిలీ

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్

మన సాక్షి గొంతుక మే 19 హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంచల నిర్ణయం తీసుకుంది. 77 మంది డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్ సైబరాబాద్ లో పలువురు ఏసీపీ ల బదిలీ పోస్టింగ్ జరిగింది. ఈ బదిలీలలు వివిధ జిల్లాలోని పోలీస్ విభాగాల్లో పరిపాలన సామర్థ్యాన్ని పెంచడం సమర్థవంతమైన పనితీరు నిర్ధారించడం కోసం చేపట్టినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. బదిలీ అయిన అధికారులు వెంటనే తమ కొత్త పోస్టింగ్ లలో వెంటనే చేరాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.



# 72 గంటల్లోనే మహిళా హత్య కేసు ఛేదించిన

# మేడ్చల్ పోలీసులు...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్

మన సాక్షి గొంతుక మే 19 హైదరాబాద్ ఈనెల 16న మేడ్చల్ పరిధిలో జరిగిన మహిళా హత్య కేసును పోలీసులు 72 గంటల్లోనే ఛేదించి నిందితున్ని అరెస్టు చేశారు. మేడ్చల్ డిసిపి తెలిపిన వివరాల ప్రకారం అత్వెల్లి గ్రామానికి చెందిన దాసరి లక్ష్మి దిల్ సుక్ నగర్ చెందిన కటికే రాకేష్ పరిచయంతో కల్లు డిపోలో కల్లు తాగిన అనంతరం దాసరి లక్ష్మి మెడలో ఉన్న బంగారు గొలుసును చోరీ చేసేందుకు రాకేష్ ప్రయత్నించారు. దాసరి లక్ష్మి రాకేష్ నీ ప్రతిఘటించింది. దీంతో ఆగ్రహానికి గురైన రాకేష్ కూరగాయలు కోసే కత్తితో దాసరి లక్ష్మినీ హత్య చేశాడు. పరారీలో ఉన్న నిందితుడు కటికే రాకేష్ ను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

## చిన్నారులను ఆశీర్వదించిన నందికొండ మున్సిపాలిటీ మాజీ వైస్‌చైర్మన్ ఆదాసు నాగమణి విక్రమ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం



నాగార్జున సాగర్ నందికొండ మున్సిపాలిటీ 5 వా వార్డుకు చెందిన, ఇస్మాయిల్–విక్టోరియా, మనవరాళ్ల,( ఓణీల ఫంక్షన్ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన, నందికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ఆదాసు నాగరాణి విక్రమ్, షెడ్యూల్ క్యాస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అలుపురి శ్రీను, దండు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ ఔన్నత్యాన్ని చాటుతూ తిరంగా ర్యాలీ

## మార్మోగిన భారత్ మాతాకీ జై నినాదాలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:



ఆపరేషన్ సింధూర్‌విజయాన్ని పురస్కరించుకుని,భారత సైనికులకుసంఘీభావంగా పట్టణంలో1000 మంది వరకు ప్రజలు జాతీయ జెండాను పట్టుకొని జనగామ రైల్వే స్టేషన్ నుండి బస్టాండ్ చౌరస్తా వరకు భారత్ మాతాకీ జై,జాతీయ నినాదాలు తెలుపుతూ అత్యుత్సాహంతో ర్యాలీలో పాల్గొని భారతీయ ఔన్నత్యాన్ని చాటుతూ ర్యాలీని విజయవంతం చేశారు.బీజేపీజిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ పాల్గొని ర్యాలీని ప్రారంభించారు.యువత,విద్యార్థులు,మహిళలు,ప్రజలు,బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని సంఘీభావం తెలిపారు.పట్టణ చౌరస్తాలో జరిగిన సమావేశంలో ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ ప్రజలందరూ ఐక్యమత్యంతో కలిసి మెలిసి ఉండాలని,ఉగ్రవాదులను దేశద్రోహులను భారతదేశం నుండి తరిమి వేయడంలో ప్రజలు సహకరించాలని తెలిపారు.కశ్మీర్ భారత దేశంలో అంతర్భాగమేనని,పీవోకేపై మాత్రమే ఇప్పుడు చర్చ అన్నారు.పాకిస్థాన్ కుయుక్తులను తిప్పి కొట్టాలని సూచించారు.భారత సైనికులు తక్కువ సమయంలో ఉగ్రవాదుల స్థావరాలను నాశనంచేశారని.. దేశ రక్షణ రంగాన్ని ఆ దిశగా నడిపించినప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు,ధన్యవాదాలు చెబుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో లేగ రామ్మోహన్ రెడ్డి,డాక్టర్ కల్నల్ బిక్షపతి, దశమంత్ రెడ్డి,కేవీఎల్ఎన్ రెడ్డి,సాగర్ రెడ్డి,ఉడుగుల రమేష్,శశిధర్ రెడ్డి దేవరాయ ఎల్లయ్య,పెద్దోజు జగదీష్,భాగాల నవీన్ రెడ్డి,రవి రాజా తదితరులు పాల్గొన్నారు.

# బచ్చన్నపేటలో వినాయక మార్ట్ ప్రారంభోత్సవం...




మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండల కేంద్రంలో ప్రధాన చౌరస్తాలో వినాయక మార్ట్ గొప్ప ప్రారంభోత్సవం లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జంగిటి విద్యనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వయం ఉపాధితో కష్టపడి వ్యాపార రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కస్టమర్ల మన్నన పొందాలని కోరారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, జిల్లా సందీప్,బచ్చన్నపేట టౌన్ అధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి, బాలకిషన్ గౌడ్ ,గుర్రపు బాలరాజు, చెరుకూరి శ్రీనివాస్, దిడిగా రమేష్, భాస్కర్ సిద్ధులు, కర్ణాకర్, గణపతి, ఈ ప్రాంత ప్రజలు తదితరులు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

# దత్రపు నరేష్ కుమార్ కు దళిత రత్న అవార్డు



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ ఇచ్చే దళిత రత్న అవార్డును ఈ సంవత్సరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతి ఉత్సవాల సందర్భంగా జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామానికి చెందిన న్యాయవాది,కాంగ్రెస్ నాయకులు దత్రపు నరేష్ కుమార్ కు సోమవారము హైదరాబాదులోని క్లాసిక్ గార్డెన్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,బాబు జగ్జీవన్ రావ్ ల జయంతి ఉత్సవాల కమిటీ రాష్ట్ర చైర్మన్ ఇటుక రాజు మాదిగ ,కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు జేరిపోతుల పరుశురాం, మాదిగ మహిళా సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షురాలు పాలడుగు మేరీ మాదిగ చేతుల మీదుగా దళిత రత్న అవార్డు అందచేశారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవముల సందర్భంగా ప్రతి సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా దళిత సమస్యలపై అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకువెళ్లే విధంగా పనిచేస్తున్న అత్యుత్తమ వ్యక్తులను గుర్తించి ఈ అవార్డు అందజేస్తారు.ఈ సందర్భంగా దళిత రత్న అవార్డు గ్రహీత నరేష్ కుమార్ మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానంలో పని చేస్తూ దళిత సమస్యలపై గత రెండు దశాబ్దాలకు పైగా పోరాడుతున్న నన్ను గుర్తించి నాకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక దళిత రత్న అవార్డు అందజేసిందన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావ్ ఉత్సవ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు,



# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

మన సాక్షి గొంతుక మండలంగత కొన్ని సంవత్సరాలుగా పోచన్నపేట గ్రామంలో నిరుపేద కుటుంబాలకు మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ అండగా నిలుస్తున్న సామాజికవేత్త ,కాంగ్రెస్ పార్టీ నాయకుడు పోతుల రాములు యాదవ్ మరో కుటుంబానికి అండగా నిలిచారు.పోచన్నపేట గ్రామం లో ఇటీవల మృతి చెందిన గద్దోజ్ శ్రీనివాస్ చారి కుటుంబాన్ని పరామర్శించి ,నేనున్నానని మనోధైర్యాన్ని నింపి ఆర్థిక సాయం గా రూపాయలు 5000 వారి ఇంటికి వెళ్లి అందించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆపదలో ఉన్న మా ఇంటికి వచ్చి అడగకుండానే ఆర్థిక సహాయం అందించిన పోతుల రాములు యాదవ్ కు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు రామచంద్రం, బుడిగే.కోక్కల కొండ బాబు, గద్దోజ్ ఉప్పలయ్య చారి ,వస్పరి నర్సింలు, రవీంద్ర చారి ,రామచంద్రం బుడిగే, కోక్కల కొండ లింగం,ఉప్పలయ్య చారి,భాస్కర్ డాక్టర్, దత్రపు లాజర్,మంత్రి సిద్ధులు, కోక్కల కొండ బాబు ,మెరుగు సాంబయ్య, సిద్ధులు,నర్సింగ ఎల్లయ్య, మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సుందరయ్య పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీయం



ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం భూమికోసం భుక్తి కోసం మాతృదేశ విముక్తి కోసం నాడు సాగిన వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించి భూస్వామ్య వ్యవస్థలను బద్దలు కొట్టి పేద ప్రజలకు భూములు పంచిపెట్టిన గొప్ప వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం జనగామ జిల్లా కమిటీ సభ్యులు మండల ఇంచార్జి సుంచు విజేందర్ అన్నారు. సోమవారం రోజున సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా సిపిఎం మండల కార్యాలయంలో సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభకు సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సుంచు విజేందర్ పాల్గొని మాట్లాడుతూ సుందరయ్య పార్లమెంటులో అసెంబ్లీలో ప్రజా సమస్యలపై దేశ అభివృద్ధికై నదీ జలాల వినియోగంపై ప్రజా సమస్యలపై ఆనాటి ప్రభుత్వాలపై గలమెత్తి అనేక అంశాలపై రాజకీయ ప్రత్యర్థులు సైతం ప్రశంసించే విధంగా ప్రజల మన్ననలు పొందిన గొప్ప పార్లమెంటేరియన్ సుందరయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు రావుల రవీందర్ రెడ్డి, మిన్నలాపురం ఎల్లయ్య ,అన్న బోయిన రాజు, తాడెం రాములు, ఇంజ ఎల్లయ్య, గంధ మల్ల మనోహర్, మురళి గుండా రవి ,భాగ్య ,శిరీష సుహాసిని, కవిత ,తదితరులు పాల్గొన్నారు.